ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 3
మే 2025





# 'ఇల్లు ఖాళీ చేయాలని బెదిరిస్తున్నరు.... న్యాయం చేయండి!!

**బాధితులు అగర్వాల్ హనుమంతు, గణేష్, సత్యనారాయణ, చందూలాల్**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలో గత 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇల్లును ఖాళీ చేయాలని కొందరు వ్యక్తులు పోలీసులతో బెదిరిస్తున్నారని బాధితులు అగర్వాల్ హనుమంతు, గణేష్, సత్యనారాయణ, చందూలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరుగుతున్న అన్యాయం గురించి శుక్రవారం యాదగిరిగుట్టలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ గోడును వెల్లబోసుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బతుకుదెరువు కోసం పక్క రాష్ట్రం నుండి యాదగిరిగుట్టకు వచ్చిన అగర్వాల్ శంకర్ లాల్(చనిపోయాడు) అనే మార్వాడీ.. కుటుంబంతో కలిసి ఓ ఇల్లును అద్దెకు తీసుకున్నారు. 2004లో తాను అద్దెకు ఉంటున్న ఇల్లును ఇంటి ఓనర్ గోర్ల నర్సయ్య(చనిపోయాడు) నుండి అగర్వాల్ శంకర్ లాల్ రూ. 1.10 లక్షలకు కొనుగోలు చేసి పెద్దల సమక్షంలో సాదాబైనామా కూడా రాయించుకున్నారు. ఇల్లును తనపేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా.. గత 15 ఏళ్ల నుండి రేపు, మాపు అంటూ దాటవేశారు. కాలక్రమంలో ఇల్లు అమ్మిన వ్యక్తి(గోర్ల నర్సయ్య), ఇల్లు కొనుగోలు చేసిన వ్యక్తి(అగర్వాల్ శంకర్ లాల్)ఇద్దరూ చనిపోయారు. దీంతో ఇల్లు కొనుగోలు చేసిన శంకర్ లాల్ కుమారులైన అగర్వాల్ హనుమంతు, గణేష్, సత్యనారాయణ, చందూలాల్ వారి భార్యా పిల్లలతో కలిసి అదే ఇంట్లో ఉంటూ వస్తున్నారు. గత 40 ఏళ్ల నుండి ప్రభుత్వానికి ఇంటి పన్ను, కరెంటు బిల్లు చెల్లిస్తూ వస్తున్నారు. ఇంటికి సంబంధించిన డబ్బులు చనిపోయిన తమ తండ్రిగారైన అగర్వాల్ శంకర్ లాల్ ఇప్పటికే చెల్లించిన కారణంగా.. ఇల్లును తమకు రిజిస్ట్రేషన్ చేయాలని గోర్ల నర్సయ్య వారసులను సదరు మార్వాడీ కుమారులు కోరగా.. ఇల్లు తమదేనని, తాము ఇల్లు ఎవరికీ అమ్మలేదని బుకాయిస్తూ ఇల్లు ఖాళీ చేయాలని పోలీసులతో బెదిరిస్తున్నారని ఆరోపించారు. దాదాపుగా 21 ఏళ్ల క్రితం ప్రస్తుతం ఉంటున్న ఇంటిని రూ. 1.10 లక్షలకు కొనుగోలు చేసి నివాసం ఉంటూ వస్తున్నామని, ఇప్పుడు గోర్ల నర్సయ్య వారసులు ఇల్లు తమదని ఖాళీ చేయమంటే ఎలా చేస్తామని ఆందోళన వ్యక్తం చేశారు. తాము కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ వస్తున్నామని, గోర్ల నర్సయ్య వారసులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇల్లు ఖాళీ చేయాలని పోలీసులతో బెదిరిస్తున్నారని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు జరుగుతున్న అన్యాయం గురించి ఎవరికైనా చెప్పుకుందామన్నా ఇక్కడ ఎవరూ తెలిసినవారు లేరని, అందుకే మీడియాను ఆశ్రయించామని తెలిపారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే తమను ఏదో విధంగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే ఆత్మహత్యే తమకు శరణ్యమని బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని తమ ఇల్లు తమకు దక్కేలా సాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు అగర్వాల్ సంధ్య, లావణ్య, స్వప్న, శిరీష, శ్వేత, అనురాధ, మామ్ చందు, శివకుమార్, హరికిషన్, మోహన్ లాల్, మోతీలాల్, రాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ వంగపల్లి



గజ్వేల్, రోమింగ్ న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భక్తిరత్న అవార్డు గ్రహీత కాచారం కైలాసపుర శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర దేవాలయాల వ్యవస్థాపకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి బుధవారం రోజున గజ్వేల్ లో జరిగిన రాజా మార్కండేయ సినిమా మేనేజర్ కాసం రాము లావణ్యల పుత్రిక భార్గవి – క్రాంతి కుమార్ల వివాహ లగ్న నిశ్చయ కార్యక్రమానికి సతీసమేతంగా హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు . ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ముదిమాణిక్యం నకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తేరాల మహేందర్ మాధవి దంపతులతో పాటు సినీ నిర్మాత సామ శ్రీధర్ ప్రశాంతి దంపతులు , నూతన వధూవరుల ఇరువైపు బంధు వర్గాలు హాజరయ్యారు.

# టి యు డబ్ల్యూ జే 143 జిల్లా కార్యదర్శిగా రామ సాయిలు గౌడ్

నకిరేకల్ రోమింగ్ న్యూస్: : తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు-143 జిల్లా కార్యదర్శిగా నకరేకల్ కు చెందిన సాక్షి రిపోర్టర్ వడ్లకొండ రామసాయి గౌడ్ ఎన్నికయ్యారు. నల్గొండ లోనే టీఎన్జీవో భవన్లో జరిగిన జిల్లా కమిటీ కార్యవర్గ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా రామ సాయి గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. తన నియామా కానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ శంకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# వైభవంగా శ్రీలక్ష్మీ నృసింహుని జయంతి

**యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఐఏఎస్ అధికారి ఎస్.వెంకటరావు**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలను గ్రాండ్ గా నిర్వహించాలని, ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులను ఆలయ ఈవో, ఐఏఎస్ అధికారి వెంకటరావు ఆదేశించారు. శుక్రవారం ఈవో కార్యాలయంలో ఆలయ శాఖాధిపతులతో ఆయన రివ్యూ నిర్వహించారు. ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా యాదగిరిగుట్టకు వచ్చిన ఆయన.. ఆలయానికి సంబంధించిన అన్ని విషయాల గురించి ఆలయ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ నెల 9 నుండి ప్రారంభమయ్యే స్వామివారి జయంతి ఉత్సవాల నేపథ్యంలో.. ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై ఆలయ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఈవో వెంకటరావు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన తొలి ఐఏఎస్ అధికారి తానే కావడం సంతోషంగా ఉందన్నారు. భక్తుల కొంగుబంగారమైన లక్ష్మీనరసింహస్వామికి, దర్శనానికి వచ్చే భక్తులకు సేవ చేసుకునే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అనంతరం స్వామివారి జయంతి ఉత్సవాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

**మే 9 నుండి జయంతి ఉత్సవాలు**

యాదగిరిగుట్ట నారసింహుడి క్షేత్రంలో ఈ నెల 9 నుండి 11 వరకు మూడు రోజుల పాటు జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వెంకటరావు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు స్వామివారి ఆర్జిత సేవలు, నిత్య, శాశ్వత, మొక్కు కల్యాణాలు, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం పూజలను తాత్కాలికంగా రద్దు చేయనున్నట్లు పేర్కొన్నారు. మే 9న ఉదయం 8:45 గంటలకు, పాతగుట్ట ఆలయంలో కూడా ఉదయం 8:45 గంటలకు స్వస్తివాచనం, విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, కుంకుమార్చన, మృత్సంగ్రహణం, అంకురార్పణ, హవనంతో జయంతి ఉత్సవాలకు అర్చకులు



శ్రీకారం చుట్టనున్నారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారికి సంబంధించిన పలు రకాల అలంకార సేవలు నిర్వహించిన అనంతరం.. ప్రత్యేక వేదికపై స్వామివారిని అధిష్టింపజేసి అలంకార సేవ విశిష్టతను భక్తులకు వివరించనున్నారు. ఇందుకోసం కొండపైన ప్రధానాలయ తూర్పు రాజగోపురం ఎదుట ప్రత్యేక స్టేజీని ఏర్పాటు చేయనున్నారు. యాదగిరిగుట్ట, పాతగుట్టతో పాటు అనుబంధ ఆలయమైన దబ్బగుంటపల్లిలోని యోగానంద నరసింహస్వామి టెంపుల్ లో కూడా జయంతి ఉత్సవాలు ఏకకాలంలో చేపట్టనున్నారు. మే 11న నిర్వహించే పూర్ణాహుతి, నరసింహుడి జయంతి, నృసింహ అవతార ఆవిర్భావ ఘట్టంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ సమీక్ష సమావేశంలో ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ, ఏఈవోలు జూషెట్టి కృష్ణ గౌడ్, గజవెల్లి రమేష్ బాబు, రఘు, నవీన్, ఈఈలు దయాకర్ రెడ్డి, రామారావు, సూపరింటెండెంట్లు, అన్ని విభాగాల ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆహ్లాదనికి దూరం.. కనిపించని పచ్చదనం..

**ఒకవైపు ఆక్రమణ...అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం....**

**నిర్లక్షపు నీడలో ఉషోదయ కాలనీ పార్క్....**





కుత్బుల్లాపూర్, రోమింగ్ న్యూస్ : ప్రజలకు ఆహ్లాదన్ని పంచాల్సిన పార్కులు ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యం తో ఆక్రమణ లకు గురి అవుతూ కనీస సౌకర్యల కు సైతం నోచుకోవడం లేదు. అందుకు ఉదాహరణ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారం లోని ఉషోదయ కాలనీ పార్క్.పార్కులోనే అక్రమ నిర్మాణం జరుగుతున్న ఏ అధికారి, ప్రజాప్రతినిధి పట్టించుకోరు. గతంలో తు తు మాత్రంగా అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకున్న డబ్బులకు లాలూచి పడ్డ అధికారులు నేడు పట్టించుకోవడం మానేశారు. ఆక్రమణ దారుడు దర్జాగా నిర్మాణం చేసుకుంటూ వెళుతున్నాడు.జులాయిలకు అడ్డంగా మారి అధికారుల నిర్లక్ష్యంతో ఉషోదయ కాలనీ పార్క్ఎందుకు పనికిరాకుండా పోతుంది.

గాజుల రామారం జంట సర్కిళ్ల లో అధికారులు కొత్త పార్కులను ప్రోత్సహిస్తున్నారు కానీ పాత పార్క్ లను లను పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎన్నో పారులు కబ్జాకు గురికాగా మరికొన్ని పార్యులు కొందరి ఆధీనంలోకి వెళ్లాయి. కొన్ని పార్కులు మాత్రం కూలిపోయిన ఫెన్సింగ్ తో చెత్త చెదారంతో నిండిపోయి దుర్గంధంగా మారిన సందర్భాలు ఉన్నాయి. పచ్చని చెట్లు గ్రీనరీ తో ప్రజలను ఆహ్లాదపరిచే పార్యులు. జులాయి లకు, తాగుబోతులకు అడ్డాగా మారాయి. సాయంత్రం అయితే చాలు మందు బాబుల విహారం అంతా ఇంతా కాదు. పార్కు స్థలాలపై పోలీసులు నిఘా ఉన్నప్పటికీ విచ్చలవిడిగా వారు వారి కార్యకలాపాల నిర్వహిస్తున్నారు. అలాంటి అధికారుల నిర్లక్ష్యానికి గురైన పార్కుల్లో గాజుల రామారం సర్కిల్ పరిధి ఉషోదయ కాలనీ పార్క్ ప్రముఖంగా చెప్పుకోవచ్చు. ఈ పారుకు ముచ్చటగా మూడు గేట్లున్నాయి. ఒక గేటు కు మాత్రం తాళం వేసి ఉంచారు...గోల్లైము.... మరిచితిని అన్ననందంగా ఒకవైపు గేటుకు మాత్రం తాళం వేసి మిగిలిన రెండు గేట్లను వేస్తున్నారు. తాళం వేసినప్పటికీ గోడ దూకి వెళ్లి అవకాశం ఉండడం తో ఎటు వైపు నుండైనా, ఎంత రాత్రి అయినా పార్యులోకి చేరుకునే అవకాశం ఉంది.. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతోమంది స్థానికులు పార్టులో సేద తీరేందుకు వాకింగ్ చేసేందుకు వస్తారు. కొంతమంది జులాయిలు మహిళల పట్ల సభ్యంగా ప్రవర్తించటం కాంపౌండ్ వాల్ పైపులపై కూర్చుని రాళ్లు విసరటం, దుర్భాషలాడటం చేస్తున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భయం భయంగా మహిళలు రావటం జరుగుతుందని సమాచారం మరోవైపు వచ్చగా ఉండాల్సిన ఉషోదయ కాలనీ పార్క్ నీళ్లు లేక పచ్చదనం కనుమరుగైంది. పార్కులో బోర న్నప్పటికీ నిర్వహణ లేకపోవడం తో పచ్చని పార్క్ మట్టి దిబ్బగా మారింది. పార్కులో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన వార్డ్ లెవెల్ మొక్కల పెంపక కేంద్రం కేవలం బోర్డుకే పరిమితమైంది. ఇక వాకింగ్ ట్రాక్ విషయానికొస్తే వాకింగ్ ట్రాక్లో వేసిన టైల్స్ చాలా చోట్ల ఊరిపోవడంతో ట్రాక్ గుంతల మయంగా మారింది.

ముఖ్యంగా పార్కులో కూర్చునేందుకు వేసిన రాతి బెంచీలు ఎప్పుడో పాడైపోయాయి, అంటే విరగ్గొట్టారు. దీంతో సిమెంట్ తో చేసిన నాసిరకమైన చెంచీ కుర్చీలు కొన్ని ఇటీవల ఏర్పాటు చేశారు. స్థానికులకు కొంతవరకు ఈ కుర్చీ బెంచీలు ఉ పయోగకరంగా ఉండేవి కానీ వాటిని కూడా జూలాయి. లు విరగొట్టి ఎందుకు పనికి రాకుండా చేశారు. పార్కు కబ్జా మరోవైపు పార్కు లో ఒక మూలలో ఓ భవన నిర్మాణదారులు ఏకంగా పార్కులోకి చొచ్చుకొచ్చి భవనం నిర్మించినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.జి హెచ్ ఎం సి అధికారులు ఎంతో ప్రయోగత్మకంగా నిర్మించిన మరుగుదొడ్లు సైతం సరైన మెయింటనెయన్స్ లేక నిరూపయోగం గా తయారయ్యాయి.మున్సిపల్ అధికారులు మామూళ్లు తీసుకుని ఆక్రమ నిర్మాణదారులకు సహకరించి వారిని వదిలేసారని, దీంతో పెద్ద ధవనం నిర్మాణమైనదని స్థానికులు అంటున్నారు. ఉషోదయ కాలనీ పార్కును అభివృద్ధి చేసి, పచ్చని పచ్చికతో, స్థానికులకు అందుబాటులో ఉంచాలని పాడిపోయిన వాకింగ్ ట్రాక్ ను రిపేర్ చేసి, విరిగిపోయిన కుర్చీ బెంచీలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని, మరోవైపు తాగుబోతులు, నుండి పార్యును రక్షించి అభివృద్ధి వరచాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు..









